www.udyamakeratam.com

RNI: TGTEL/25/A0273

# ఉద్యమ కెరటం

నిజం రక్షతి రక్షితః

UDYAMA KERATAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

| ఆసిఫాబాద్ | సంపుటి: 1 | సంచిక: 12 | 16-06-2025 | సోమవారం | పేజీలు: 8 | వెల:రూ.5/-



## మోదీ మూడు దేశాల పర్యటన ప్రారంభం

**తొలి విడతగా సైప్రస్‌కు చేరుకున్న భారత ప్రధాని**


విమానాశ్రయంలో మోదీకి సైప్రస్ అధ్యక్షుడి ఆత్మీయ స్వాగతం

భారత్-సైప్రస్ ద్వైపాక్షిక సంబంధాలపై కీలక చర్చలు

వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అజెండా

రెండు దశాబ్దాల తర్వాత ఓ భారత ప్రధాని సైప్రస్ సందర్శన

04



04

## భారత్-పాక్ లా డీల్‌చేసుకోండి

ఇజ్రాయెల్-ఇరాన్ చర్చలతో ఒప్పందం చేసుకోవాలని ట్రంప్ సూచన

ఇటీవల భారత్-పాక్ మధ్య తాను డీల్ కుదిర్చిన వైనం ప్రస్తావన

అమెరికాతో వాణిజ్యం ద్వారానే ఇది సాధ్యమైందని వెల్లడి

# నెలాఖరులోగా నోటిఫికేషన్?


## నేటి కేబినెట్ భేటీలో పోలింగ్‌తేదీలపై స్పష్టత

తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్‌ఎలక్షన్స్

స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి కామెంట్స్

ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని చెప్పారు.




02



## ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక బోధన

**ఆరు ప్రముఖ సంస్థలతో సర్కారు ఎంవోయూ**

**సీఎం రేవంత్ సమక్షంలో విద్యాశాఖ ఒప్పందం**

**హైదరాబాద్, జూన్15:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక బోధన అందించేందుకు పలు ప్రముఖ సంస్థలతో ముందుకు వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆదివారం

మిగతా 2 లో



02

### సీఎంతో కేంద్రమంత్రి జయంత్ చౌదరి భేటీ



02

## నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్

ఉదయం 10 గంటలకు ఏసీబీ ఆఫీస్‌కు..

ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసు దర్యాప్తు ముమ్మరం

గులాబీ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠ




04

## 20న ఏపీ, తెలంగాణ బంద్

మావోయిస్టుల పిలుపు

జగన్ పేరుతో లేఖ విడుదల



## బనకచర్లపై పోరాటంలో అండగా ఉంటాం

అపెక్స్‌కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయండి

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ

.. వివరాలు 3లో

## విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు

**విద్యపై ఎంతైనా ఖర్చు చేస్తాం**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పుట్టిన రోజున విక్టోరియా మెమోరియల్‌ను సందర్శించిన భట్టి

అనాథ పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం



.. వివరాలు 3లో



04

## కుప్పకూలిన హెలికాప్టర్

**ఉత్తరాఖండ్లో ప్రమాదం.. ఏడుగురు దుర్మరణం**

ప్రతికూల వాతావరణం వల్లే ఘటన

ఏవియేషన్ కంపెనీ ఆర్యన్‌పై నిషేధం

ఇద్దరు పైలెట్ల లైసెన్సు రద్దు చేసిన డీజీసీఏ

చార్ ధామ్ యాత్రలో ఇది ఐదవ యాక్సిడెంట్




04

## లుఫ్తాన్సా ఫ్లైట్‌కు బాంబు బెదిరింపు

## బాసరలో విషాదం



గోదావరిలో స్నానానికి వెళ్లి ఐదుగురు మృతి

02



## పుణెలో కూలిన వంతెన

ఆరుగురు మృతి..

04

## వినాయక విగ్రహానికి విద్యుత్ షాక్!

ఇద్దరు యువకుల దుర్మరణం


9 మందికి తీవ్ర గాయాలు

02

## హైటెన్షన్ వైర్లు తెగిపడి ఇద్దరు సజీవ దహనం

ఎల్బీనగర్‌లో తెల్లవారు జామున విషాదం

02



04

## 14 గంటల్లో అతి భారీ వర్షాలు



# ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక బోధన

మొదటి పేజీ తరువాయి

ప్రముఖ ఎన్జీవో సంస్థలతో విద్యాశాఖ ఎంఓయూ కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఎంవోయూ చేసుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన సదుపాయాలను ప్రభుత్వం అందించనున్నది. దీనికిగాను నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్స్టెప్, ప్రజ్వల, ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, పైజామ్, ఎడ్యుకేట్ గర్ల్స్ వంటి పేరొందిన సంస్థలతో విద్యాశాఖ ఆదివారం ఎంఓయూ కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తుంది. రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు వివిధ సంస్థలు ముందుకు వస్తున్నాయి.

**సీఎంతో కేంద్రమంత్రి జయంత్ చౌదరి భేటీ**

సీఎం రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి జయంత్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం 'కౌశల్ మందన్' కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చిన ఆయన ఆదివారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోయే స్కిల్ యూనివర్సిటీ గురించి సమగ్రంగా వివరించారు. తెలంగాణాలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం సంతోషకరమని కేంద్ర మంత్రి జయంత్ చౌదరి, సీఎం రేవంత్ రెడ్డిని అభినందించారు.

# నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్

## ఉదయం 10 గంటలకు ఏసీబీ ఆఫీస్‌కు..

## ఫార్ములా ఈ కారు రేసింగ్‌కేసు దర్యాప్తు ముమ్మరం

## గులాబీ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠ



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఫార్ములా–ఈ కేసు విచారణ నేపథ్యంలో సోమవారం ఉదయం 9 గంటలకు తెలంగాణ భవన్ చేరుకుంటారు. అనంతరం ఉదయం 10 గంటలకు బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఏసీబీ కార్యాలయంలో విచారణకు హాజరు కానున్నారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణ జనవరి 9వ తేదీన విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. నాడు దాదాపు ఆరున్నర గంటల పాటు కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు విచారించారు. తన లాయర్ రామచంద్రరావుతో కలిసి కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే.

# హైటెన్షన్ వైర్లు తెగిపడి ఇద్దరు సజీవ దహనం

## ఎల్బీనగర్‌లో తెల్లవారుజామున విషాదం

## చింతల్‌కుంట వద్ద తెగిపడిన హైటెన్షన్ విద్యుత్ తీగలు

## మృతులు యాచకులని పోలీసుల అనుమానం



**హైదరాబాద్, జూన్15:** హైదరాబాద్‌లో ఆదివారం తెల్లవారుజామున విషాదం చోటుచేసుకుంది. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్‌కుంట ప్రాంతంలో ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న ఇద్దరు వ్యక్తులపై అకస్మాత్తుగా హైటెన్షన్ విద్యుత్ వైర్లు తెగిపడటంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. చింతల్‌కుంటలోని ప్రధాన రహదారి పక్కనున్న ఫుట్‌పాత్‌పై ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు నిద్రిస్తున్నారు. ఆదివారం వేకువజామున సమీపంలోని విద్యుత్ స్తంభం నుంచి హైటెన్షన్ విద్యుత్ తీగలు భారీ శబ్దంతో వారిపై తెగిపడ్డాయి. క్షణాల్లో మంటలు చెలరేగి వారు నిద్రలోనే సజీవ దహనమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఎల్బీనగర్ పోలీసులు, విద్యుత్ శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చి, సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పరిశీలించిన పోలీసులు వారు యాచకులై ఉండొచ్చని భావిస్తున్నారు. వారి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. విద్యుత్ తీగలు తెగిపడటానికి గల కారణాలపై కూడా అధికారులు ఆరా తీస్తున్నారు.

# నెలాఖరులోగా నోటిఫికేషన్?

## నేటి కేబినెట్ భేటీలో పోలింగ్‌తేదీలపై స్పష్టత

## తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

## ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్‌ఎలక్షన్స్

## స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి కామెంట్స్






**ఖమ్మం, జూన్15 :** ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఆదివారం ఖమ్మం ఇజల్లా కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాల ముఖ్యనేతలతో మంత్రి సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని.. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పొంగులేటి సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ముందుకెళ్లాలని చెప్పారు. గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామన్నారు. వారం రోజుల్లో 'రైతు భరోసా', సన్నాలకు బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నేతలదేనని చెప్పారు.

**రేపటి నుంచి రైతు భరోసా..**

'ఆనాటి ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేలు రైతు బంధు ఇస్తే జూన్ 16 నుంచి వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి పెట్టుబడి కోసం రూ. 12 వేలు మా ప్రభుత్వంలో ఇస్తాం. రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు. ఆనాటి ప్రభుత్వం రూ.17 వేల కోట్లు రుణమాఫీ చేస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేసింది. రైతు భరోసా ఇప్పటికే రెండు సార్లు ఇచ్చాం. రేపటి నుంచి మూడోసారి ఇస్తాం. వరి వేస్తే ఉరే అని గత కేసీఆర్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టింది. పేదల, రైతు పక్షపాత ప్రభుత్వంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. అయినా దేశంలో ధాన్యం పండించిన రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ఉచిత కరెంట్, రైతు భరోసా ,నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నాం. ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తోంది. రాష్ట్రంలో రైతులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడు ఆశీర్వదించాలి' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కోరారు.

# రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ

**వేములవాడ, జూన్ 15 :** వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయ ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆయా క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు రాజన్నను దర్శించుకున్నారు. రాజన్నకు ఇష్టమైన కోడెమొక్కు చెల్లించుకుని తరించారు. అనంతరం అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులు బద్దిపోచమ్మ అమ్మవారికి బోనం తీసి మొక్కులు చెల్లించుకున్నారు.



# స్పైస్ జెట్ విమానంలో పొగలు..

## భయాందోళనకు గురైన ప్రయాణికులు




**హైదరాబాద్ :** వరుస హెలికాప్టర్, విమాన ప్రమాదాలు దేశ ప్రజలను కలవర పెడుతున్నాయి. ఈ క్రమంలోనే శంషాబా ద్ రాజీవ్ గాంధీ ఇంటర్‌నేషనల్ ఎయిర్–పోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లాల్సిన స్పైస్ జెట్ ఫ్లైట్ నెంబర్ SG–2138లో ఉన్నట్టుండి సాంకేతిక లోపం తలెత్తింది. విమానాన్ని స్టార్ట్ చేసినప్పుడు ఇంజిన్ భాగం నుంచి పొగలు, కిరోసిన్, కాలిన వాసనను ఫ్లైట్ సిబ్బంది గుర్తించారు. అనంతరం విమానం టేకాఫ్ చేయడానికి భయంగా ఉందని.. పైలట్ ప్రయాణికులతో చెప్పాడు. దీంతో విమానాన్ని ఎయిర్‌పోర్టులోనే తాత్కాలికంగా నిలిపివేశారు. మరోవైపు భయంతో కొందరు ప్రయాణికులు తమ ప్రయాణాన్ని రద్దు చేసుకుంటున్నారు. గత 3 గంటలుగా ఎయిర్‌పోర్టులో 60 మంది ప్రయాణికులు తిరుపతి వెళ్లేందుకు పడిగాపులు కాస్తున్నారు. అయితే, షెడ్యూల్ ప్రకారం రాత్రి 7.30కి స్పైస్ జెట్ ఫ్లైట్ శంషాబాద్ నుంచి ఫ్లైట్ టేకాఫ్ కావాల్సి ఉందని ఎయిర్‌పోర్టు వర్గాలు తెలిపాయి.

# వినాయక విగ్రహానికి విద్యుత్ షాక్!

## ఇద్దరు యువకుల దుర్మరణం

## 9 మందికి తీవ్ర గాయాలు

## మరో ఇద్దరి పరిస్థితి విషమం

## గణపతి విగ్రహాల తయారీ కేంద్రం వద్ద ప్రమాదం



**జగిత్యాల, జూన్15:** కోరుట్ల పట్టణంలో ఆదివారం విషాదం నెలకొంది. గణేష్ విగ్రహాన్ని తరలించే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు మృతి చెందగా, 9 మంది తీవ్రంగా గాయపడిన ఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని మెట్‌పల్లి రోడ్డులో ఉన్న శ్రీబాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రాన్ని అల్వాల వినోద్ అనే వ్యక్తి పదేండ్లుగా నిర్వహిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం తన తయారీ కేంద్రంలో ఉన్న 12 ఫీట్ల వినాయక విగ్రహన్ని ఎండలో అర బెట్టి వర్షం వస్తుందనే అనుమానంతో మరో షెడ్లోకి తరలించేందుకు కార్మికుల సహాయాన్ని తీసుకున్నాడు. గణేష్ విగ్రహాన్ని మోసుకొని వెళుతుండగా పైన ఉన్న 11/33 కేవీ విద్యుత్ తీగలకు విగ్రహం తగిలింది. విగ్రహం తడిగా ఉండడంతో కరెంట్ షాక్‌తో విగ్రహం వద్ద మంటలు చెలరేగాయి. దీంతో విగ్రహాన్ని తరలిస్తున్న 9 మంది కార్మికులతో పాటూ నిర్వాహకుడు వినోద్ విద్యుద్ఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. కాగా సంఘటన స్థలంలో తీవ్రంగా గాయపడ్డ వినోద్, బంటి అలియాస్ సాయికుమార్ అపస్మారక స్థితికి చేరుకోగా, ఆసుపత్రికి తరలిస్తుండగా మృత్యువాత పడ్డారు. తీవ్రంగా గాయపడ్డ అల్వాల నితిన్, వెంకట్‌రెడ్డి, డ్డి, కృష్ణ, సాయినాథ్, హను మంతు, ఆకాష్, రోషన్, హర్షత్ ను కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్సను అందించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం జగిత్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రకాశం రోడ్డు కాలనీకి చెందిన వినోద్కు భార్య వర్షిణి, ఇద్దరు కూతుళ్లు ప్రణయ, శ్రీయాన్ని ఉన్నారు. స్థానిక ఏస్కోనిగుట్ట కాలనీకి చెందిన సాయికుమార్ (అవివాహితుడు).

**స్పందించని ఎస్సై శ్రీకాంత్**

ఆ పరిసర ప్రాంతంలో ఉన్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించేందుకు స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ కు పదుల సంఖ్యలో కాల్ చేసినా.. రెస్పాండ్ కాకపోవడంతో.. వెంటనే సీఐ సురేష్ బాబుకు ప్రమాద సమాచారం అందించారు. ఆయన వెంటనే రెస్పాండై సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. వెంటనే స్థానికులు.. వైద్యసిబ్బంది సాయంతో క్షతగాత్రులను 108 తోపాటు..ఇతర ప్రైవేటు అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స అందిస్తున్న సమయంలో పరిస్థితి చేయి దాటిపోతుండడంతో వారందరిని జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

**వెళ్తున్న తోవలోనే ఇద్దరు మృతి**

కాగా.. మెరుగైన చికిత్స కోసం జగిత్యాల వెళ్లి మార్గమధ్యంలోనే 'బాలాజీ కళా ఆర్ట్స్' యజమాని..ప్రకాశం రోడ్డుకు చెందిన అల్వాల్.వినోద్..ఆయనతో పాటు ఏస్కోనిగుట్ట కాలనీకి చెందిన నెల్లుట్ల. బంటి సాయికుమార్ మృతి చెందారు. మిగతా గాయపడిన వారు అల్వాల వినోద్, అల్వాల నితిన్, వెంకట్ రెడ్డి, శంకర్, నెల్లుట్ల కృష్ణ, సాయినాథ్(మహారాష్ట్ర), హనుమంతు(మహారాష్ట్ర), ఆకాష్(యూపీ), రోషన్(యూపీ), మొహ్మద్ యూనుస్ ఖాన్ గా గుర్తించారు. వీరు బతుకు దెరువు కోసం ఇతర రాష్ట్రాల నుంచి గణేష్ విగ్రహాల తయారీకి పనిలో కుదిరినట్టు సమాచారం. కాగా..వీరి పరిస్థితి విషమించడంతో మరింత మెరుగైన వైద్యం కోసం వారిని హైదరాబాద్ కు తరలించారు.

**కలెక్టర్ పరామర్శ**

విద్యుత్ ప్రమాద బాధితులు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, జగిత్యాల కలెక్టర్ బీ సత్యప్రసాద్, పరామర్శిం చారు. బాధిత కుటుంబలకు ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్య సహాయం చేయాలని అధికారులను ఆదేశించారు . ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటమని హామీ ఇచ్చారు.

**రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా**

కరెంట్ షాక్ తో మృతి చెందిన అల్వాల్ వినోద్, నెల్లుట్ల సాయికుమార్ కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటిస్తున్నట్లు జువ్వాడి నర్సింగ్ రావు తెలిపారు. ఆయన ఎంఎల్సీ జీవన్ రెడ్డి, కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి బాధితులను ఆయన పరామర్శించారు.

# విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు

**విద్యపై ఎంతైనా ఖర్చు చేస్తాం**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
**పుట్టిన రోజున విక్టోరియా మెమోరియల్‌ను సందర్శించిన భట్టి**
**అనాథ పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం**



**హైదరాబాద్, జూన్15 :** విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ల్లు అన్నారు. జూన్ 15న తన పుట్టినరోజు వేడుకలను కొత్తపేటలోని విక్టోరియా వె-ంమోరియల్ హోమ్ ఆర్ఫన్స్ స్కూల్ లో విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. డిప్యూటీ సీఎం భట్టితో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యార్థులు, అధికారులు, స్థానిక నేతలను ఉద్దేశించి ప్రసంగించారు. విద్య ద్వారానే మానవ వనరులు మెరుగుపడి తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడుతుందన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న విద్యారంగానికి ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలోని ప్రతి బిడ్డ ప్రపంచంతో పోటీపడేలా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల్లో 200 కోట్ల పెట్టుబడితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నమన్నారు. రాష్ట్రంలో మొదటి దశలో 11,600 కోట్లతో 100 పాఠశాలలు నిర్మిస్తున్నమని తెలిపారు. విలువైన విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామన్నారు. విక్టోరియా మెమోరియల్ స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు వెంటనే ఐదు కోట్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ట్రాన్స్కో శాఖలోని సీఎస్సార్‌ఫండ్స్ నుంచి ఈ కేటాయింపులు చేస్తున్నట్టు తెలిపారు. నిధులు వెంటనే విడుదల చేస్తాం ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన విక్టోరియా మెమోరియల్లో చదువుకుంటున్న అనాథ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# ప్రభుత్వ అవార్డులను తీసుకోవాలి

**దిల్ రాజు కీలక వ్యాఖ్యలు**
**గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' సక్సెస్‌పై ఆనందం**
**ప్రభుత్వ సినిమా వేడుకలకు సినీ ప్రముఖులు హాజరుకావాలని విజ్ఞప్తి**
**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు దిల్ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు**

**హైదరాబాద్, జూన్15:** ప్రభుత్వాలు నిర్వహించే సినిమా అవార్డుల కార్యక్రమాలకు చిత్ర పరిశ్రమ ప్రముఖులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ (ఎఫ్‌డీసీ) ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు సూచించారు. శనివారం అట్టహాసంగా జరిగిన 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' ప్రదానోత్సవం విజయవంతమైన నేపథ్యంలో, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు ఆయన ఆదివారం హైదరాబాద్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిత్ర పరిశ్రమ ప్రభుత్వంతో కలిసి ప్రయాణించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. "త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అవార్డులు ప్రకటించనుంది. ప్రభుత్వం నుంచి పురస్కారాలు అందుతున్నాయంటే, వాటిని ఎంతో గౌరవంగా స్వీకరించాలి. ఎక్కడ ఉన్నా, షూటింగ్‌లతో ఎంత బిజీగా ఉన్నా సరే, ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకావాలి. ప్రభుత్వంతో కలిసి ప్రయాణించాల్సిన బాధ్యత సినిమా వాళ్లందరిపైనా ఉంది. ఇకపై ప్రభుత్వం తరఫున అవార్డుల వేడుక ప్రకటన వచ్చినప్పుడు, దయచేసి మీ డైరీలలో ఆ తేదీని నోట్ చేసుకోండి. మీకు వచ్చిన అవార్డును తప్పకుండా స్వీకరించండి. ఇది చిత్ర పరిశ్రమకు నా వ్యక్తిగత విజ్ఞప్తి. అందరూ అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను" అని దిల్ రాజు అన్నారు. 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' వేడుక ఎంతో ఘనంగా జరిగిందని, ఇందుకు ఆనందంగా ఉందని దిల్ రాజు అన్నారు. "ఈ కార్యక్రమ విజయం కోసం గత ఆరు నెలలుగా శ్రమించాం. మొదట 2024 చిత్రాలకే పురస్కారాలు ఇవ్వాలని అనుకున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి అవార్డులు ఇస్తే బాగుంటుందని పలువురు సూచించడంతో ఆ దిశగా కమిటీని ఏర్పాటు చేశాం. 2014 నుంచి 2023 వరకు ప్రతి ఏటా మూడు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేయడం సవాలుతో కూడుకున్న పని," అని ఆయన వివరించారు. అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంట సమయం కేటాయించినప్పటికీ, కార్యక్రమ ప్రణాళిక నాలుగున్నర గంటలు ఉండటంతో, తాను వ్యక్తిగతంగా ముఖ్యమంత్రిని కలిసి, కార్యక్రమం పూర్తయ్యే వరకు ఉండాలని కోరినట్లు దిల్ రాజు తెలిపారు. "'ఎంతసేపు ఉండాలి?' అని సీఎం అడిగారు. 'పూర్తయ్యే వరకు ఉంటే చాలా సంతోషం సార్' అని చెప్పాను. ఆయన దాదాపు



2 గంటల 15 నిమిషాల పాటు ఉండి, విజేతలకు అవార్డులు అందజేశారు. ఇది అందరికీ ఎంతో ఆనందాన్నిచ్చింది" అని దిల్ రాజు పేర్కొన్నారు. ఈ పురస్కారాల వేడుకకు మార్గనిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాసరలో విషాదం

**గోదావరిలో స్నానానికి వెళ్లి ఐదుగురు మృతి**
**మృతులు హైదరాబాద్ వాసులుగా గుర్తింపు**
**కన్నతల్లి కళ్ల ముందే మృతి చెందిన కుమారులు**
**మృతదేహాలపై పడి రోదిస్తూ సొమ్మసిల్లిన తల్లి**
**కుటుంబానికి తీరని శోకం**
**మిగిల్చిన బాసర యాత్ర**



బాసర, జూన్15: నిర్మల్ జిల్లా బాసరలో విషాదం చోటుచేసుకుంది. గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ఐదుగురు మృతి చెందారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మృతులు రాకేశ్, వినోద్, రుతిక్, మదన్, భరత్‌గా గుర్తించారు. చనిపోయిన వారి మృతదేహాలను భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతులు హైదరాబాద్‌లోని బేగంబజార్ కు చెందిన వారిగా పోలీసులు తెలిపారు. 18 మంది కుటుంబ సభ్యులు గోదావరిలో పుణ్యస్నానాలకు ఇక్కడికి వచ్చారు. అమ్మవారి దర్శనానికి ముందు గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేయడానికి బోటుపై నది మధ్యలోకి వెళ్లారు. ఈ క్రమంలో ఐదుగురు స్నానం చేస్తూ నీట మునిగి మృతి చెందారు. స్థానికులు, గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను బయటికి తీశారు. అంటూ ఆర్తనాదాలు పెట్టినప్పటికి ఫలితం లేకుండా పోయింది. తన కళ్ల ముందే ముగ్గురు కుమారులు కోల్పోయిన తల్లి రోదిస్తున్న తీరు అందరిని కంట తడి పెట్టించింది. అందరి కళ్ల ముందే యువకులు స్నానానికి వెళ్లి మృతి చెందారు. బంధువులంతా నీట మునుగుతున్న వారిని కాపాడండి అంటూ ఆర్తనాదాలు పెట్టినప్పటికి ఫలితం లేకుండా పోయింది. భైంసా ఏరియా ఆసుపత్రిలో ముగ్గురు కుమారుల మృతదేహాలను చూస్తూ సోను ఒక్కసారి కుప్పకూలి సొమ్మసిల్లి పోయింది. సీఐ మల్లేశ్, ఎస్సై శ్రీనివాస్‌సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో వారి కుటుంబంలో విషాదం నెలకొంది.

**మంత్రి పొన్నం దిగ్భ్రాంతి**

ఈ దుర్ఘటనపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఐదుగురు యువకుల మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నదులు, నీటిపారుదల ప్రాజెక్టుల వద్దకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జలాశయాలు, నదులు, ప్రాజెక్టుల వద్ద లోతును తెలియజేస్తూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# బనకచర్లపై పోరాటంలో అండగా ఉంటాం


**అపెక్స్‌కమిటీ మీటింగ్‌ఏర్పాటు చేయండి**
**మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ**



**హైదరాబాద్, జూన్ 15:** గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను కేంద్రం ఆమోదించే లోపే.. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉండగా.. ఏపీ ఏకపక్షంగా ముందుకు వెళ్లుతుండడం అన్యాయమన్నారు. అయితే రెండు రోజుల క్రితం ఇదే అంశంపై కేంద్ర జలశక్తి మంత్రికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆ లేఖలో వ్యతిరేకించడం పట్ల మంత్రి ఉత్తమ్‌ను హరీశ్ రావు పొగడ్తలతో ముంచెత్తారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు.. 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతోపాటు నది జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘిస్తుందని.. దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని.. అలాగే రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ మీకు తోడుగా నిలుస్తుందని ఆ లేఖలో హరీశ్ రావు స్పష్టం చేశారు. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుండం.. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండడంతో శనివారం హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇంకోవైపు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఆ క్రమంలో వాటి గురించి ఆయన స్వయంగా కేంద్రం వద్దకు వెళ్లి చర్చిస్తున్నారు. కానీ తెలంగాణలో ఆ పరిస్థితి లేదు. రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణాలకు అనుమతి కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బనకచర్ల వల్ల గోదావరి జలాల్లో తెలంగాణ వాటా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన లేఖ రాశారు.

# అమెరికా అండతోనే ఇజ్రాయెల్ దాడులు

**మా వద్ద ఆధారాలు ఉన్నాయి**
**ఇజ్రాయెల్‌పై దాడులు నిలిపివేస్తామన్న ఇరాన్**
**ఇస్లామిక్ రిపబ్లిక్‌పై ఇజ్రాయెల్ సైనిక చర్యలు ఆపాలన్నది షరతు**
**ఆత్మరక్షణ కోసమే దాడి చేశామన్న ఇరాన్ విదేశాంగ మంత్రి**
**ఐరాస ఉదాసీనతపై ఇరాన్ అసంతృప్తి**



**ఢిల్లీ, జూన్ 15 :** ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్న నేపథ్యంలో, ఇరాన్ సంచలన ఆరోపణలతో ముందుకొచ్చింది. ఇజ్రాయెల్ తమ దేశంపై జరుపుతున్న దాడుల వెనుక అమెరికా హస్తం ఉందని, అగ్రరాజ్యం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనిదే టెల్ అవీవ్ ఇంతటి దుస్సాహసానికి ఒడిగట్టేది కాదని ఇరాన్ విదేశాంగ శాఖ ఉన్నతాధికారి అబ్బాస్ అరాక్చీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ దాడులకు అమెరికా మద్దతు ఇస్తోందనడానికి తమ వద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. అమెరికా తన నిజాయతీని నిరూపించుకోవాలంటే, ఇజ్రాయెల్ దాడులను తక్షణమే బహిరంగంగా ఖండించాలని అరాక్చీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఈ దాడులలో అమెరికా ప్రమేయం ఉందని ప్రపంచం భావించాల్సి వస్తుందని హెచ్చరించారు. మరోవైపు, ఇజ్రాయెల్ చర్యల విషయంలో ఐక్యరాజ్యసమితి (ఐరాస) అనుసరిస్తున్న ఉదాసీన వైఖరిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చట్టాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ, ఇరాన్‌పై దాడులకు తెగబడుతున్న ఇజ్రాయెల్‌ను వదిలేసి, పాశ్చాత్య దేశాలు ఇరాన్‌ను తప్పుబట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇది పక్షపాత వైఖరికి నిదర్శనమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ తమ అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయాలని చూస్తోందని, దీనిని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఇరాన్ హెచ్చరిస్తోంది. ఇజ్రాయెల్ గనుక తమపై సైనిక చర్యలను నిలిపివేస్తే, తాము కూడా దాడులను ఆపేస్తామని ఇరాన్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అరాక్చీ చేసిన తాజా వ్యాఖ్యలు అంతర్జాతీయంగా కలకలం రేపుతున్నాయి.

**ఇజ్రాయెల్‌ది వ్యూహాత్మక తప్పిదం**

ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రంగా పేరుగాంచిన 'ది సౌత్ పార్స్ క్షేత్రం'పై ఇజ్రాయెల్ దాడి చేయడాన్ని అబ్బాస్ అరాక్చీ తీవ్రంగా ఖండించారు. ఈ గ్యాస్ క్షేత్రాన్ని ఖతార్‌తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నామని, ఇజ్రాయెల్ దుందుడుకు చర్యకు ఇది ఒక నిదర్శనమని ఆయన అన్నారు. యుద్ధాన్ని మరింత విస్తరింపజేయాలనే కాంక్షతోనే ఇజ్రాయెల్ ఇలాంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. "వివాదాన్ని పర్షియన్ గల్ఫ్ వరకు లాగడం ఇజ్రాయెల్ చేసిన వ్యూహాత్మక తప్పిదం. యుద్ధాన్ని ఇరానియన్ భూభాగం దాటి విస్తరించాలనే ఉద్దేశంతోనే ఇజ్రాయెల్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది," అని అబ్బాస్ అరాక్చీ ఆరోపించారు.

**డేంజర్ లైన్ దాటిన ఇజ్రాయెల్**

అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ ఇరాన్‌లోని అణుస్థావరాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఇజ్రాయెల్ ఇప్పటికే డేంజర్ లైన్ (రెడ్ లైన్) దాటిందని అబ్బాస్ అరాక్చీ అన్నారు. ఇరాన్-అమెరికా మధ్య జరగాల్సిన అణు చర్చలను దెబ్బతీయడానికే ఇజ్రాయెల్ ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. ఇలాంటి పరిస్థితులు తలెత్తకపోయి ఉంటే, అమెరికాతో అణు ఒప్పందానికి మార్గం సుగమం అయ్యేదని ఆయన అభిప్రాయపడ్డారు.

# భారత్-పాక్ లా డీల్‌చేసుకోండి

**ఇజ్రాయెల్-ఇరాన్ చర్చలతో ఒప్పందం చేసుకోవాలని ట్రంప్ సూచన**

**ఇటీవల భారత్-పాక్ మధ్య తాను డీల్ కుదిర్చిన వైనం ప్రస్తావన**

**అమెరికాతో వాణిజ్యం ద్వారానే ఇది సాధ్యమైందని వెల్లడి**

**సెర్బియా-కొసావో, ఈజిప్ట్-ఇథియోపియా వివాదాలనూ పరిష్కరించానన్న ట్రంప్**

**మధ్యప్రాచ్యంలో త్వరలో శాంతి నెలకొంటుందని ధీమా వ్యక్తీకరణ**

**తాను ఎంతో చేసినా గుర్తింపు దక్కడం లేదని ఆవేదన**



**ఢిల్లీ, జూన్ 15 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రస్తుతం ఉద్రిక్తంగా మారిన ఇజ్రాయెల్–ఇరాన్ వివాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాలు చర్చల ద్వారా ఓ ఒప్పందానికి రావాలని, ఇటీవల తాను భారత్–పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందం కుదిర్చిన తరహాలోనే ఇజ్రాయెల్–ఇరాన్ కూడా ఓ ఒప్పందం కుదుర్చుకోవాలని సూచించారు. ఇది కూడా సాధ్యమవుతుందని భావిస్తున్నానని ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇజ్రాయెల్–ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో స్పందించారు. "ఇరాన్, ఇజ్రాయెల్ ఓ ఒప్పందం చేసుకోవాలి, కచ్చితంగా చేసుకుంటాయి. గతంలో నేను భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందం కుదిర్చినట్లే ఇది కూడా జరుగుతుంది. అమెరికాతో వాణిజ్యాన్ని (ట్రేడ్) ఉపయోగించి ఇరు దేశాల అద్భుతమైన నేతలతో చర్చలు జరిపి, సహేతుకత, సమన్వయం, వివేకాన్ని తీసుకువచ్చి, వారిని త్వరితగతిన ఓ నిర్ణయానికి వచ్చేలా చేసి, వివాదాన్ని ఆపగలిగాను!" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు. కేవలం భారత్–పాకిస్తాన్ వివాదమే కాకుండా, తాను మరికొన్ని అంతర్జాతీయ సమస్యలను కూడా పరిష్కరించానని ట్రంప్ చెప్పుకొచ్చారు. "నా మొదటి విడత అధ్యక్ష పదవీకాలంలో, సెర్బియా, కొసావోలు దశాబ్దాలుగా తీవ్రంగా ఘర్షణ పడుతుండేవి. ఆ చిరకాల వివాదం యుద్ధంగా మారేందుకు సిద్ధంగా ఉండేది. నేను దాన్ని ఆపాను. గత అధ్యక్షుడు బైడెన్ కొన్ని తెలివితక్కువ నిర్ణయాలతో దీర్ఘకాలిక అవకాశాలను దెబ్బతీశారు, కానీ నేను దాన్ని మళ్ళీ సరిచేస్తాను!" అని ట్రంప్ పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈజిప్ట్, ఇథియోపియాల మధ్య నైలు నదిపై నిర్మిస్తున్న భారీ డ్యామ్ విషయంలో తలెత్తిన వివాదాన్ని కూడా తానే పరిష్కరించానని ఆయన తెలిపారు. "నా జోక్యం వల్లే, కనీసం ఇప్పటికైనా అక్కడ శాంతి నెలకొంది, అది అలాగే ఉంటుంది! అదేవిధంగా, ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య కూడా త్వరలోనే శాంతి నెలకొంటుంది! ప్రస్తుతం అనేక ఫోన్ కాల్స్, సమావేశాలు జరుగుతున్నాయి. నేను చాలా చేస్తాను, కానీ దేనికీ నాకు గుర్తింపు రాదు, అయినా ఫర్వాలేదు, ప్రజలకు అర్థమవుతుంది" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చివరగా, "మధ్యప్రాచ్యాన్ని మళ్లీ గొప్పగా చేద్దాం!" అంటూ తన పోస్ట్‌ను ముగించారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి.

## 20న ఏపీ, తెలంగాణ బంద్

**మావోయిస్టుల పిలుపు... జగన్ పేరుతో లేఖ విడుదల**

**హైదరాబాద్, జూన్15:** మావోయిస్టుల బంద్‌కు పిలుపు..'ఆపరేషన్ కగార్'ను తీవ్రంగా ఖండిస్తూ మావోయిస్టు నేతలు జూన్ 20న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో బంద్‌కు పిలుపునిచ్చారు. జగన్ పేరుతో లేఖ విడుదల చేశారు. 'తెలుగు రాష్ట్రాల బంద్‌కు ప్రజలు సహకారం అందించి, విజయవంతం చేయాలని' కోరుతూ మావోయిస్టు నేత జగన్ పేరుతో ఒక లేఖను విడుదల చేశారు. ఈ లేఖలో తమ డిమాండ్లను, ఆపరేషన్‌పై తమ వ్యతిరేకతను తెలియజేశారు. మావోయిస్టు నేతలు బంద్‌కు పిలుపునివ్వడంతో.. భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఏఓబీ (ఆంధ్ర–ఒడిశా సరిహద్దు), తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులతో పాటు అటవీ, ఏజెన్సీ ప్రాంతాల్లో భద్రతను గణనీయంగా ముమ్మరం చేశారు. ప్రధాన రహదారులపై, సరిహద్దు చెక్‌పోస్ట్‌ల వద్ద ఇరువైపులా వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. మావోయిస్టులు బంద్ సమయంలో విధ్వంసక చర్యలకు పాల్పడే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించిన నేపథ్యంలో.. బలగాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ప్రజల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఇది స్థానిక జనజీవనంపై, వ్యాపార కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

## లుఫ్తాన్సా ఫ్లైట్‌కు బాంబు బెదిరింపు

**హుటాహుటిన దారి మళ్లింపు**

**హైదరాబాద్, జూన్15:** వెబ్‌డెస్క్: దేశ వ్యాప్తంగా వరుసగా హెలికాప్టర్, విమాన ప్రమాదాలు చోటుచేసుకుంటున్న తరుణంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాసేపటి క్రితం ఓ విమానానికి ఆగంతకుల నుంచి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. వివరాల్లోకి వెళితే.. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్టు నుంచి శంషాబాద్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టుకు బయలుదేరిన లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ ఎల్‌హెచ్752 విమానానికి మార్గమధ్యలో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఫ్లైట్ సిబ్బంది హుటాహుటిన ఫ్రాంక్‌ఫర్ట్ ఏటీసీకి సమాచారం అందజేశారు. వారి ఆదేశాల మేరకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవ్వాల్సిన లుఫ్తాన్స్ ఫ్లైట్ తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్టుకు వెళ్లిపోయింది. ఈ మేరకు ఫ్రాంక్‌ఫర్ట్ ఏటీసీ అదే సమాచారాన్ని శంషాబాద్ ఏటీసీకి అందజేసింది.




# మోదీ మూడు దేశాల పర్యటన ప్రారంభం

**తొలి విడతగా సైప్రస్‌కు చేరుకున్న భారత ప్రధాని**

**విమానాశ్రయంలో మోదీకి సైప్రస్ అధ్యక్షుడి ఆత్మీయ స్వాగతం**

**భారత్-సైప్రస్ ద్వైపాక్షిక సంబంధాలపై కీలక చర్చలు**

**వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అజెండా**

**రెండు దశాబ్దాల తర్వాత ఓ భారత ప్రధాని సైప్రస్ సందర్శన**



**ఢిల్లీ, జూన్ 15 :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సైప్రస్‌కు చేరుకున్నారు. కెనడా, క్రొయేషియాలను కూడా సందర్శించనున్న ఈ పర్యటనకు సైప్రస్‌తో శ్రీకారం చుట్టారు. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నారు. సైప్రస్‌లోని విమానాశ్రయంలో ప్రధానమంత్రి మోదీకి ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్, ఆర్థిక మంత్రి కాన్‌స్టాంటినోస్ కోంబోస్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ ఘన స్వాగతం ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, గాఢమైన సంబంధాలకు అద్దం పడుతోంది. తన రాకకు సంబంధించిన చిత్రాలను ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ సందర్భంగా సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ కూడా ఎక్స్ ద్వారా ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సైప్రస్‌కు స్వాగతం! యూరోపియన్ యూనియన్ ఆగ్నేయ సరిహద్దు, మధ్యధరా సముద్ర ముఖద్వారం వద్ద ఇది ఒక చారిత్రాత్మక పర్యటన. అపరిమితమైన వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఇది ఒక నూతన అధ్యాయం. మనం కలిసికట్టుగా మరింత పురోగతి సాధించడానికి, పరివర్తన చెందడానికి, మరింత అభివృద్ధి చెందడానికి వాగ్దానం చేస్తున్నాం" అని పేర్కొన్నారు. సైప్రస్ అధ్యక్షుడి ఆత్మీయ ఆతిథ్యానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలుపుతూ, "సైప్రస్‌లో అడుగుపెట్టాను. విమానాశ్రయంలో నన్ను స్వాగతించినందుకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్‌కు నా ధన్యవాదాలు. ఈ పర్యటన భారత్–సైప్రస్ సంబంధాలకు, ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడులు వంటి రంగాల్లో మరింత ఊపునిస్తుంది" అని తన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం. ఈ పర్యటన సందర్భంగా ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంపొందించుకోవడం, వాణిజ్యం, పెట్టుబడులు, భద్రత, సాంకేతికత వంటి రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునే మార్గాలపై విస్తృతంగా చర్చించనున్నారు.

## కుప్పకూలిన హెలికాప్టర్

**ఉత్తరాఖండ్లో ప్రమాదం..**

**ఏడుగురు దుర్మరణం**

**ప్రతికూల వాతావరణం వల్లే ఘటన**

**ఏవియేషన్ కంపెనీ ఆర్యన్ పై నిషేధం**

**ఇద్దరు పైలెట్ల లైసెన్సు రద్దు చేసిన డీజీసీఏ**

**చార్ధామ్ యాత్రలో ఇది ఐదవ ప్రమాదం**



**ఉత్తరాఖండ్, జూన్15:** ఉత్తరాఖండ్‌లో కేదార్నాథ్ నుంచి గుప్తకాశికి వెళ్తున్న హెలికాప్టర్ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. చనిపోయిన వారిలో ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన వారు ఉన్నారు. ఉత్తరాఖండ్ సివిల్ ఏవియేషన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం 5:30 గంటల సమయంలో కేదార్నాథ్ నుండి గుప్తకాశికి బయలుదేరిన హెలికాప్టర్ కొద్దిసేపటికే కుప్పకూలింది. ప్రమాదానికి కారణం ప్రతికూల వాతావరణ పరిస్థితులేనని భావిస్తున్నారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరుగుతోంది. మృతుల్లో పైలట్ లెఫ్టినెంట్ కర్నల్ రాజవీర్ సింగ్ చౌహాన్ (37), జైపూర్ నివాసి.. విక్రమ్ రావత్ (46), రుద్రప్రయాగ్.. వినోద్ దేవ్ (66), బిజ్నోర్, ఉత్తరప్రదేశ్.. తుష్టి సింగ్ (29), బిజ్నోర్.. రాజ్‌కుమార్ సురేశ్ జైస్వాల్ (41), మహారాష్ట్ర.. శ్రద్ధా జైస్వాల్ (35), మహారాష్ట్ర.. కాశి (2) శ్రద్ధా–రాజ్‌కుమార్ కుమార్తె ఉన్నారు. హెలికాప్టర్ కూలిన వెంటనే భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. శవాలు పూర్తిగా కాలిపోయినట్టు అధికారులు తెలిపారు. సంఘటనా స్థలం అడవులతో నిండి ఉండటంతో రక్షణ చర్యలు సవాలుగా మారాయి. రాష్ట్ర విపత్తు స్పందన బలగాలు , స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

**నిలిచిపోయిన హెలికాప్టర్ సేవలు**

హెలికాప్టర్ కూలిపోయిన నేపథ్యంలో చార్ ధామ్ యాత్ర హెలికాప్టర్ సేవలను రెండు రోజుల పాటు నిలిపివేయనున్నట్టు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. ప్రయాణికుల భద్రత రాష్ట్రానికి మొదటి ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా ఘాట్ ప్రాంతాలలో ఒక్కసారిగా మారిన వాతావరణం, దట్టమైన మేఘాలు, ఎత్తయిన ప్రాంతాల్లో విమాన సర్వీసుల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లుగా ఉన్నాయని అన్నారు. ఈ ప్రమాదం చార్ ధామ్ మార్గంలో గత 40 రోజులలో నమోదైన ఐదవ హెలికాప్టర్ ప్రమాదం కావడం గమనార్హం. జూన్ 7న కూడా కేదార్నాథ్ వ్యాలీలో ఒక హెలికాప్టర్ అత్యవసరంగా రోడ్డుపై ల్యాండ్ చేయాల్సి వచ్చింది.

## 14 గంటల్లో అతి భారీ వర్షాలు

**తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక**

**హైదరాబాద్, జూన్ 15 :** నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల వైపు చురుకుగా కదులుతోన్న వేళ భారత వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. రాబోయే 14 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లుగా హెచ్చరించింది. ఈ మేరకు తెలంగాణలోని వికారాబాద్, మేడ్చల్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేటతో పాటు జంట నగరాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. దీంతో ఆయా జిల్లాల్లో ముందస్తు జాగ్రత్తగా ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అదేవిధంగా పొరుగు రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం, పల్నాడు, ఎన్టీఆర్, బాపట్ల, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాతో పాటు కోస్తాంధ్రా వ్యాప్తంగా భారీ వర్షాలు పడే చాన్స్ ఉందని ఐఎండీ తెలిపింది. ఉరుములు, పిడుగలతో గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

## పుణెలో కూలిన వంతెన..

**ఆరుగురు మృతి.. 20 మంది వరకు గల్లంతు**

**ఇంద్రయాణి నదిపై ఘటన**

**పుణే, జూన్15:** మహారాష్ట్ర పుణే జిల్లాలో ఆదివారం ఘోర ఘటన చోటు చేసుకున్నది. పింప్రి–చించ్వాడ్ పీఎస్ పరిధిలోని కుందమలలో ఇంద్రయాణి నదిపై వంతెన కూలిపోయింది. ఈ ఘటనలో 20 నుంచి 25 మంది వరకు గల్లంతయ్యారు. ఇప్పటి వరకు ప్రమాదంలో ఆరుగురు మరణించినట్లుగా స్థానిక ఎమ్మెల్యే సునీల్ షల్కే తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం సమయంలో వంతెన ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ప్రస్తుతం గల్లంతయ్య వారి కోసం గాలిస్తున్నారు. పర్యాటక ప్రాంతమైన కుందమలకు నిత్యం పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ఇంద్రయాని నదిని దాటేందుకు వంతెనను నిర్మించారు. ఇటీవల రెండురోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలకు వంతెన దెబ్బతిన్నట్లుగా తెలుస్తున్నది. ఈ వంతెన కూలిపోవడంతో పర్యాటకులు నదిలో పడి కొట్టుకుపోయారు. ప్రస్తుతం వారిని కాపాడేందుకు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటి వరకు ఆరుగురిని



సహాయ సిబ్బంది రక్షించారు. ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, వంతెన కూలడంతో ఎంత మంది కొట్టుకుపోయారన్న విషయంలో స్పష్టత లేదని అధికార వర్గాలు తెలిపాయి. అయితే, 20–25 మంది వరకు గల్లంతై ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే సునీల్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆరుగురు మరణించారన్నారు. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించాయి. అంబులెన్స్‌లను సంఘటనా స్థలంలో మోహరించామని.. పర్యాటకులను కాపాడేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు బోరంచు శ్రీకాంత్ పరామర్శ



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** పట్టణంలోని తిర్పెల్లి కాలనీకి చెందిన కస్తాల అరుణ్ ఇటీవల సర్జరీ అవగా విషయం తెలుసుకున్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని సందర్శించి వారిని పరామర్శించారు. అనంతరం విద్య నగర్ చెందిన మాజీ కౌన్సిలర్, బిసి సంఘం ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్ ఇటీవల జరిగిన ప్రమాదంలో ప్రమాదవశాత్తు గాయాలపాలు కాగా ఆయనను కూడ పరామర్శించారు. అదేవిధంగా వార్డు నెంబర్ 3 కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్దుల్ వదూద్, ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని బాధితులను కుటుంబ సభ్యులను,బేలా మండల దహెగాం గ్రామంలో మాజీ జడ్పిటిసి రాందాస్, అత్తమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరామర్శించారు. ఆయన వెంట సీనియర్ నాయకులూ నలిమెల నవీన్ రెడ్డి , ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు మునిగేలా నర్సింగ్, మొయిన్, ఎండి అఫ్సర్, సమ్ము తదితరులు ఉన్నారు.

# డిగ్రీలో ప్రవేశాలకు 19 తుది గడువు

**ఉద్యమ కెరటం ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ పట్టణంలోని గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందేందుకు తెలంగాణ విద్యా మండలి మూడోదఫా కౌన్సిలింగ్ ప్రక్రియ ఈ నెల 19 లోపు అవకాశం కల్పించిందని గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం శివకృష్ణ ఆదివారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.విద్యార్థులు తక్షణమే తమ ఒరిజినల్ సర్టిఫికెట్ తోపాటు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి సీటు పొందాలని అన్నారు.దోస్త్ ఐడి కూడా తామే పూర్తి చేస్తామని సూచించారు.ఆధార్ తో అనుసంధానం కల్గిన ఫోన్ వెంట తీసుకోని రావాలాన్నారు. గిరిజన విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నకిలీ పత్తి విత్తనాల పట్టివేత



**ఉద్యమ కెరటం, వాంకిడి :** వాంకిడి పోలీస్ స్టేషన్ ఫరిదిలో ఆదివారం నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నట్లు వాంకిడి ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకీడి ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద వాంకిడి ఎస్సై ప్రశాంత్ పోలీస్ సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీలు చేస్తుండగా మహారాష్ట్ర వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సును తనిఖీ చేయగా అనుమానాస్పదంగా కనిపించిన సంచిని తనిఖీ చేయగా, అందులో 7 కిలోల నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. నకిలీ విత్తనాలు తరలిస్తున్న వ్యక్తి మహారాష్ట్ర కు చెందిన పల్లపు వినోద్ గా పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో పంచనామా నిర్వహించారు. విత్తనాల విలువ రూ.20 వేల వరకు ఉంటుందని అంచనా వేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ వివరించారు. ఈ తనఖీలో వాంకిడి ఏఎస్ఐ పోశెట్టి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత ప్రసాద వితరణకు ఈవో రూ.3 లక్షల విరాళం



**ఉద్యమ కెరటం, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నూతనంగా ప్రవేశపెట్టిన ఉచిత ప్రసాద వితరణకు ఆలయ ఈవో వెంకటరావు రూ.3 లక్షలు విరాళంగా అందజేశారు. ఈవో వెంకటరావు తన నెల జీతం నుండి రూ.1 లక్ష, యూఎస్ లో ఉంటున్న తన కుమారుడు దేవజ్ కుమార్ రూ.1 లక్ష, కూతురు మోనిషా రూ.1 లక్ష కలిపి.. మొత్తం రూ.3 లక్షల విరాళానికి సంబంధించిన చెక్కును ఆదివారం ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మకు అందజేశారు. ఇట్టి విరాళంతో ఆగస్ట్ 15న భక్తులకు ప్రసాద పంపిణీ చేయాలని ఈవో వెంకటరావు కోరినట్లు డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ తెలిపారు. అదేవిధంగా తన ఉద్యోగ సర్వీసు ముగిసేంత వరకు ఉచిత ప్రసాద వితరణ కోసం.. తన నెల జీతం నుండి రూ.1 లక్ష విరాళంగా ఇస్తానని ఈవో వెంకటరావు తెలిపారని డీఈవో భాస్కర్ శర్మ తెలిపారు.

# 'ఉద్యమ కెరటం' విలేకరికి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడి పరామర్శ

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** 'ఉద్యమ కెరటం' బెజ్జూర్ మండల విలేకరి, తెలంగాణ ఉద్యమకారుడు జావిద్ ఖాన్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి ఆపరేషన్ చేయించుకోగా, ఆదివారం ఆసిఫాబాద్ పట్టణంలోని ఆయన నివాసానికి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే -ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ పరామర్శించారు. జావిద్ ఖాన్ ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖాజా మొయినుద్దీన్ తదితరులు ఉన్నారు.



# ఆపరేషన్ కగార్ పేరిట మోడీ హత్యాకాండ

**మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి**

**మహా ధర్నాను జయప్రదం చేయండి**




**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** ఆపరేషన్ కగార్ పేరుతో మోడీ ప్రభుత్వం హత్యాకాండకు పాలు పడుతున్నదని , వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎండీ. చాంద్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని మహా ధర్నకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో దండకారణ్యం ప్రాంతంలో సాయిధ పోలీసులతో పాటు, కేంద్ర పార మిలటరీ , సాయుధ బలగాలతో క్యాంపులు పెట్టి నిరంతరం కుంబింగ్ , ఆపరేషన్లతో ఆదివాసీలను, మావోయిస్టులను అత్యంత క్రూరంగా హత్యాకాండ కొనసాగించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే 540 మంది పైగా సంవత్సరం కాలంలో రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా హత్య చేశారని ఆరోపించారు. 2026 మార్చి 31 వరకు దేశంలో నక్సలైట్లు లేకుండా నిర్మూలిస్తామని డెడ్ లైన్ ప్రకటిస్తూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారని అన్నారు. పాకిస్తాన్ తో శాంతి చర్చలు జరపడానికి సిద్ధపడిన మోడీ ప్రభుత్వం ఈ దేశంలో భిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగి పోరాటలను కొనసాగిస్తున్న మావోయిస్టులతో ఎందుకు శాంతి చర్చలు జరపరని ప్రశ్నించారు. దేశంలో సాయుధ ఘర్షణల్లో ఇరువైపులా కారణ నష్టం జరగకుండా నివారించాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వం పై ఉందని తక్షణమే శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఈనెల 17న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాలో అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జాదవ్ రాజేందర్, పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న 'ఉద్యమ కెరటం' రిపోర్టర్

**క్షతగాత్రులను హాస్పిటల్ కు తరలించిన శివశంకర్**

**ఉద్యమ కెరటం, వాంకిడి :** 'ఉద్యమ కెరటం' తెలుగు దినపత్రిక వాంకిడి రిపోర్టర్ విభూతి శివశంకర్ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఆసిఫాబాద్ నుంచి ద్విచక్ర వాహనంపై తన తండ్రి, కుమార్తె, కుమారులు ఆసిఫాబాద్ నుంచి రాజురా వైపు వెళ్తున్న క్రమంలో వాంకిడి తహసీల్దార్ కార్యాలయం సమీపంలో వాహనం నడుపుతున్న తండ్రి కండ్లు తిమ్మిరులు చెందానంతో ఆకస్మితంగా జాతీయ రహదారిపై ఉన్న డివైడర్ కు ఢీకొడంతో పడి ఉన్న క్షతగాత్రులను 'ఉద్యమ కెరటం' రిపోర్టర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, చికిత్స చేయించి, సంబంధిత కుటుంబ సభ్యులకు చరవాణి ద్వారా తెలిపి, మానవత్వం చాటుకున్నారు.









# గత పాలకుల వైఫల్యంతోనే ఎస్సీకాలనీ జలదిగ్బంధం

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ**

**'ఉద్యమ కెరటం' వార్తతో కదిలిన కాంగ్రెస్ నాయకులు**



**ఉద్యమ కెరటం, వాంకిడి :** మండలంలోని బంబార గ్రామంలోని ఎస్సీ కాలనీ గత పాలకుల వైఫల్యంతోనే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ అన్నారు. శనివారం 'ఉద్యమ కెరటం' దినపత్రికలో శుక్రవారం 'ఇండ్లలోకి వర్షపు నీరు.. ఇబ్బందుల్లో ప్రజలు' శీర్షికన వచ్చిన వార్తకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నారాయణ, నాయకులు స్పందించారు. ఆదివారం ఆ గ్రామాన్ని సందర్శించారు. కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంబార గ్రామంలోని ఎస్సీ కాలనీ సమస్యలు డీసీసీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావుకు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు. అంతకముందు కాలనీవాసులు మాట్లాడుతూ ఎన్నో మార్లు మండల స్థాయి అధికారులకు, గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించినా తమ సమస్యలు పట్టించుకోలేదని వాపోయారు. అధికారులు స్పందించి తమ సమస్య పరిష్కరించినట్లయితే తమకు వర్షాకాలంలో ఇండ్లలో

# సోషల్ మీడియాలో కత్తులతో పోస్ట్



- నిందితుడి అరెస్ట్, రిమాండ్
- ఇదివరకే అతనిపై 9 కేసులు నమోదు
- ప్రత్యేక బృందంతో మహారాష్ట్రలో పట్టివేత
- ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** సోషల్ మీడియాలో కత్తులతో పోస్ట్ పెట్టిన వ్యక్తి అరెస్ట్ చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పట్టణంలోని కొత్త కుమ్మరివాడకు చెందిన నిందితుడు ధన్గట్ సుధీర్, మూడు నెలల క్రితం ఆదిలాబాద్ జిల్లాలోని మావల మండలంలో పశువుల వాహనాన్ని ఆపి వాహన యజమానిని చంపుతానని బెదిరించి, డబ్బులు వసూలు చేసి దౌర్జన్యం చేసిన కేసులో పరారీలో ఉన్నాడు. అదేవిధంగా సోషల్ మీడియాలో కత్తులతో, డాగర్లతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా శాంతి భద్రతల సమస్యలను తలెత్తేలా ప్రయత్నించినందుకు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. పబ్లిక్ స్థలాలలో కత్తులతో ప్రదర్శనలు చేసి, పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకొని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఉండే వీడియోలను సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిందితుడు గతంలో పశువుల వాహనం వద్ద డబ్బులు దౌర్జన్యం చేసిన కేసు, సోషల్ మీడియాలో కత్తులతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా ఉన్న కేసు, స్థానిక ఎగ్జిబిషన్ యజమాని వద్ద డబ్బులను దౌర్జన్యంతో అడిగిన కేసు, పట్టణంలో ఇదివరకే మొత్తం తొమ్మిది కేసులు నమోదు అయిన్నట్టు తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇతనిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా ఐరితాండకు సంబంధించిన ఆళ్లపల్లి అనే గ్రామంలో పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. నిందితుడి వద్ద నుండి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన కత్తిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్, మావల సీఐ కె స్వామి పాల్గొన్నారు.



## అవార్డు గ్రహీతకు సన్మానం

**ఉద్యమ కెరటం , వాంకిడి:** సంత్ కబీర్ దాస్ 2025 జాతీయ స్థాయి అవార్డు గ్రహీత భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ ను ఆదివారం వాంకిడి జెత్వాన్ బుద్ధ విహార్ లో భారతీయ బౌద్ధ మహాసభ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం,సిద్దార్థ య-వజన సంఘంగా ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ వాంకిడి మండల అధ్యక్షులు జయరాం ఉప్రే, సిపిఐ నాయకులు గోపినాథ్, బౌద్ధ ఉపాసకులు,పాండు జాడే, దుర్గం దుర్గాజి పట్వారీ,ప్రధాన కార్యదర్శి ఉప్రే, విజయ్, మాజీ ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు హంస రాజ్, సమాజ అధ్యక్షులు రాజేశ్వర, దుర్గం శ్యాంరావు, మాజీ అధ్యక్షులు విలాస్, రాజేంద్రప్రసాద్, కార్యదర్శి ప్రతాప్ నాయకులు రోషన్, అరుణ్, మాజీ ఎంపీటీసీ తూఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్‌పీ ఆసిఫాబాద్ కార్యదర్శిగా సంతోష్



### సహా కార్యదర్శిగా మురుమ్వర్ రాజు

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** విశ్వహిందూ పరిషత్ మంచిర్యాల జిల్లా సమావేశం ఆదివారం బెల్లంపల్లి లోని స్థానిక శిశు మందిర్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి ధనుంజయ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో హిందూ సమాజంలోని అస్పృశ్యత అంటరానితనం తొలగించి నిమ్న వర్గాలలో చైతన్యం నింపేందుకు సామాజిక సమరసత రథయాత్ర చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ప్రఖండ కార్యదర్శిగా ఆకుల సంతోష్, సహకార దర్శిగా మురుముర్ వార్ రాజు ను నియమించారు . సమావేశంలో పరిషత్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ , జిల్లా అధ్యక్షులు రేవల్లి రాజలింగు, జిల్లా ఉపాధ్యక్షురాలు గొట్టిపర్తి కనకతార, జిల్లా కార్యదర్శి వేముల రమేష్, రాపర్తి శ్రవణ్ విపిన్ లోధా ,రాపర్తి నవీన్, రాపర్తి నరేష్ వైభవ్,సింహాద్రి,బజరంగ్దళ్ జిల్లా సహా సంయోజక్ మురళీ మనోహర్ , బెల్లంపల్లి నగర కార్యదర్శి మిట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

### 154 వ సారీ రక్తదానం చేసిన డాక్టర్ మార్కండేయులు



**ఉద్యమ కెరటం, ఎల్బీనగర్:** ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ లోని గ్లెనెగల్స్ అవేర్ హాస్పిటల్స్ లో ఉచిత మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో డాక్టర్ మార్కండేయులు 154 వ సారి రక్త దానం చేయడంతో పాటు తన తో కలిసి పనిచేసే వైద్య బృంద మిత్రులను రక్తదానానికి ప్రోత్సహించడం జరిగినది. మార్కండేయులు గారి ప్రోత్సాహంతో వైద్య బృందం మరియు ఇతర ఉద్యోగులు కూడా ముందుకు వచ్చి తమ వంతు బాధ్యతగా ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మార్కండేయులు మాట్లాడుతూ రక్తదానం చేసి అత్యవసర సమయాల్లో ఎంతోమంది ప్రాణాలు కాపాడే మహాదానం అని అభిప్రాయపడ్డారు అలాగే రక్తదానం చేయడం వల్ల రక్తదాతకు కూడా శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని, రక్తదానం ఎవరు చేయొచ్చు ? 18 నుంచి 65 ఏళ్ల వారెవరైనా రక్తదానం చేయొచ్చు. బరువు 45 కిలోల కన్నా తక్కువ ఉండకూడదు. వైరల్, బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వంటివి ఉండకూడదు. రక్తం ఇచ్చే ముందు రోజు మద్యం తాగకూడదు. పచ్చబొట్టు వేయించుకోవడం, చెవులు కుట్టించుకోవడం వంటివి చేస్తే, ఆరు నెలల వరకు రక్తదానం చెయ్యొద్దు. గర్భస్రావమైన ఆరు నెలల వరకు రక్తం ఇవ్వద్దు అందరికీ వివరించడం జరిగింది.



## జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ

### టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతానికి కృషి చేయండి

### రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**ఉద్యమ కెరటం, కరీంనగర్:** రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా నిస్వార్థంగా, నిర్భయంగా వృత్తిలో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఆదివారం కరీంనగర్ లోని టీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో ఫెడరేషన్ జిల్లా సీనియర్ ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య అధ్యక్షతన జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. సమస్యలపై పోరాడేందుకు జర్నలిస్టులంతా కలిసి రావాలని, రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పాలకుల పక్షాన చేరి పదవులు పొంది జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేని సంఘాలకు సమస్యలపై నిజాయితీగా పోరాడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల పట్ల నమ్మక విశ్వాసం కోల్పోయారని, అందుకే ఆయా సంఘాల నుంచి పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో యూనియన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, పాలకుల వివక్ష వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడి బాధ్యతలను నల్లగొండ సత్తయ్యకు అప్పగిస్తూ జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అనంతరం సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య చేతుల మీదుగా ఫెడరేషన్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, ఫెడరేషన్ నాయకులు గాదె కరుణాకర్ రావు, సిహెచ్ వెంకట్ రాజు, అతికం రాజశేఖర్, కొమ్ము గణేష్, చట్ల శంకర్, గుండి కిరణ్, సురేష్, శంకర్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వసతులతో మోడల్ పోలీస్ స్టేషన్లు

### 3 కోట్ల 50 లక్షల రూపాయలతో బొల్లారం పోలీస్ స్టేషన్..

### బొల్లారం పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**ఉద్యమ కెరటం, బొల్లారం :** ఆధునిక వసతులతో పటాన్చెరు నియోజకవర్గంలో మోడల్ పోలీస్ స్టేషన్లు నిర్మిస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 248 లో ఒక ఎకరా స్థలంలో హెట్రో లేబరేటరీస్ సౌజన్యంతో మూడు కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన మోడల్ పోలీస్ స్టేషన్ పనులకు ఆదివారం ఉదయం మెదక్ ఎంపీ రఘునందన్ రావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఐజి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఎస్పీ పరితోష్ సంతోష్ కుమార్ లతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. మండల కేంద్రమైన గుమ్మడిదల లోను హెట్రో లేబరేటరీస్ సౌజన్యంతో రెండు పోట్లా 50 లక్షల రూపాయలతో మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అమీన్పూర్, పటాన్చెరు, కొల్లూరు, పోలీస్ స్టేషన్లను పునర్నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతో పూర్తి స్థాయి వసతులతో వీటిని నిర్మిస్తున్నామని తెలిపారు. నిరు పేద, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు నివసించే పటాన్చెరు నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలతో పాటు సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. పటాన్చెరు నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న హెట్రో లేబరేటరీస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



# దక్షిణాఫ్రికాకు జాక్ పాట్..

**డబ్ల్యూటీసీ ఫైనల్ గెలచిన దక్షిణాఫ్రికాకు భారీ ప్రైజ్‌మనీ**

**రూ.31.05 కోట్ల ప్రైజ్‌మనీని సొంతం చేసుకున్న ప్రొటీస్**

**క్రితం రెండు సార్లతో పోలిస్తే భారీగా పెరిగిన ప్రైజ్‌మనీ**

27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఐసీసీ టైటిల్ సాదించిన దక్షిణాఫ్రికా భారీ మొత్తంలో ప్రైజ్‌మనీని అందుకుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ (డబ్ల్యూటీసీ) 2023–25 విజేతగా నిలిచినందుకు గాను.. దక్షిణాఫ్రికా జట్టు ఛాంపియన్ షిప్ గదతో పాటు ప్రైజ్‌మనీ కింద 3.6 మిలియన్ల డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.31.05 కోట్లు అందుకుంది. గత 2 ఎడిషన్‌లతో పోలిస్తే.. ఈసారి ప్రైజ్‌మనీని ఐసీసీ రెండింతలు పెంచడం గమనార్హం. గత రెండు పర్యాయాలు విజేతలకు రూ.13.67 కోట్ల చొప్పున మాత్రమే అందడం గమనార్హం. ఈసారి రన్నరప్‌కు కూడా అంతకంటే ఎక్కువే ప్రైజ్‌మనీ దక్కింది. ఇక ఫైనల్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఓడిపోయి రన్నరప్‌గా నిలిచిన ఆస్ట్రేలియాకు 2.1 మిలియన్ల డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.18.63 కోట్లు ప్రైజ్‌మనీ దక్కింది. ఇక డబ్ల్యూటీసీ 2023–25 సైకిల్‌లో పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానంలో నిలిచిన భారత జట్టుకు 1.44 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 12. 42 కోట్లు) క్యాష్ ప్రైజ్ దక్కింది.

**డబ్ల్యూటీసీ 2025 ప్రైజ్‌మనీ వివరాలు ఇవే..**

**దక్షిణాఫ్రికా: రూ. 31.05 కోట్లు**
**ఆస్ట్రేలియా: రూ. 18.63 కోట్లు**
**భారత్: రూ. 12.42 కోట్లు**
**న్యూజిలాండ్: రూ. 10.35 కోట్లు**
**ఇంగ్లండ్: రూ. 8.28 కోట్లు**
**శ్రీలంక: రూ. 7.24 కోట్లు**
**బంగ్లాదేశ్: రూ. 6.21 కోట్లు**
**వెస్టిండీస్: రూ. 5.17 కోట్లు**
**పాకిస్థాన్: రూ. 4.14 కోట్లు**



## హేజిల్‌వుడ్‌కు ఆస్ట్రేలియా కంటే ఆర్బీసీనే ఎక్కువైంది!: మిచెల్ జాన్సన్



ప్రతిష్ఠాత్మక డబ్ల్యూటీసీ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఆస్ట్రేలియా ఓటమి పాలైన తర్వాత ఆ జట్టుపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. కీలక మ్యాచ్‌లో బ్యాటర్లు రాణించకపోవడం, రెండో ఇన్నింగ్స్‌లో బౌలర్లు పేలవ ప్రదర్శన చేయడంతో ఆ జట్టు పరాజయం పాలైంది. ఈ నేపథ్యంలో ఇటీవల పేలవ ప్రదర్శన చేస్తున్న ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్ లాంటి ప్లేయర్లను జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఆస్ట్రేలియా మాజీ పేసర్ మిచెల్ జాన్సన్ మాత్రం.. ఐపీఎల్‌లో ఆడిన ఆస్ట్రేలియా ఆటగాళ్లపై విమర్శలు గుప్పించాడు. ఆస్ట్రేలియా జట్టు ప్రయోజనాలకంటే కొందరికి ఐపీఎల్ ఎక్కువైందని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. జోష్ హేజిల్‌వుడ్‌ను ఉద్దేశించి విమర్శనాస్త్రాలు సంధించాడు. మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, ప్యాట్ కమిన్స్, నాథన్ లైయన్‌తో కూడిన బౌలింగ్ 'బిగ్ ఫోర్' విఫలమైందని మిచెల్ జాన్సన్ వ్యాఖ్యానించాడు. ముఖ్యంగా హేజిల్‌వుడ్ తీరుపై తీవ్ర విమర్శలు చేశాడు. "ఇటీవల కాలంలో జోష్ హేజిల్‌వుడ్ ఫిట్‌నెస్‌పై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అతడు జాతీయ జట్టు కంటే ఐపీఎల్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు. వాయిదా పడ్డ అనంతరం ప్రారంభమైన ఐపీఎల్‌కు తిరిగి వెళ్లాలన్న అతడి నిర్ణయం నన్ను ఆశ్చర్యానికి గురి చేసింది. ఇక స్పిన్నర్ లైయాన్ వికెట్లు పడగొట్టేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. పేలవ ప్రదర్శన చేస్తున్న లబుషేన్‌ను కొనసాగించడం ఏమాత్రం కరెక్టు కాదు. అయితే ఒకేసారి జట్టులోని టాప్ ఆర్డర్‌ను ప్రక్షాళన చేయలనుకోవడం కూడా ప్రమాదకరమే. సెలక్టర్లకు ఈ విషయం తెలుసనే అనుకుంటున్నా," అని మిచెల్ జాన్సన్ ఓ ఇంటర్వ్యూలో అన్నాడు. కాగా ఐపీఎల్ 2025లో హేజిల్‌వుడ్ ఆర్సీబీ తరఫున ఆడాడు. ఈ టోర్నీలో 12 మ్యాచ్‌లు ఆడిన అతడు.. ఏకంగా 22 వికెట్లు తీశాడు. ఆర్సీబీ తొలి సారి ఐపీఎల్ విజేతగా నిలవడంలో కీలకపాత్ర పోషించాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లోనూ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్యను ఔట్ చేశాడు. ఐపీఎల్ ఫైనల్ జూన్ 3న జరగ్గా.. ఆ తర్వాతే అతడు డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడేందుకు ఆసీస్ జట్టులో చేరాడు. డబ్ల్యూటీసీ ఫైనల్‌లో 34 ఓవర్లు వేసి కేవలం రెండు వికెట్లు మాత్రమే పడగొట్టాడు.

# భారత్ ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్.. సర్ఫరాజ్ మెరుపు సెంచరీ..

**సెలక్టర్లకు స్వీట్ వార్నింగ్..!**

**ఫర్వాలేదనిపించిన సాయి సుదర్శన్, అభిమన్యు**

**ఒక్క వికెట్ కూడా తీయలేకపోయిన బుమ్రా**



ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు జరుగుతున్న ఇండియా ఇంట్రా స్క్వాడ్ మ్యాచులో సర్ఫరాజ్ ఖాన్ అదరగొట్టాడు బుమ్రా, సిరాజ్, అర్షదీప్ సింగ్, రవీంద్ర జడేజా లలాంటి ప్లేయర్లను ఎదుర్కొంటూ సెంచరీ బాదేశాడు. అది కూడా టీ20 స్టైల్‌లో కావడం గమనార్హం. భారత్, ఇండియా– ఏ జట్ల మధ్య జరిగిన ఈ గేమ్‌లో రెండో రోజు ఆటలో సర్ఫరాజ్ ఖాన్ సెంచరీ చేశాడు. మొత్తంగా 76 బంతుల్లో 101 రన్స్ చేశాడు. ఆ తర్వాత ఇతరులకు బ్యాటింగ్ ప్రాక్టీస్ ఇవ్వాలనే ఉద్దేశంతో రిటైర్ అయ్యాడు. కాగా ఈ మ్యాచులో టీమిండియా టెస్టు జట్టులో ఉన్న అభిమన్యు ఈశ్వరన్ (39), సాయి సుదర్శన్ (38) ఫర్వాలేదనిపించారు. ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన భఆరత్.. 459 పరుగులు చేసింది. అనంతరం రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా– ఏ 299/6 రన్స్ స్కోరు చేసింది. ఇషాన్ కిషన్ 45 రన్స్, శార్దుల్ ఠాకూర్ 19 రన్స్ స్కోరు చేశారు. సర్ఫరాజ్ మాత్రం మెరుపు బ్యాటింగ్‌లో అలరించాడు. ఇప్పటికే ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన అనధికారిక టెస్టు మ్యాచులో 92 పరుగులు చేసిన సర్ఫరాజ్.. అదే ఫామ్‌ను కొనసాగించాడు. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు తనను ఎంపిక చేయని.. సెలక్టర్లకు స్వీట్ వార్నింగ్ ఇచ్చాడు. అయితే ఇంట్రా స్క్వాడ్ మ్యాచులో భారత ప్రధాన బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా .. ఆశించిన మేర రాణించలేకపోయాడు. ఏడు ఓవర్లు వేసిన బుమ్రా.. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. 36 పరుగులు సమర్పించుకున్నాడు. అర్షదీప్ సింగ్ కూడా 12 ఓవర్లు వేసి ఒక్క వికెట్ తీయకుండానే 52 రన్స్ సమర్పించుకున్నాడు. మహమ్మద్ సిరాజ్(2/86), ప్రసిద్ధ్ కృష్ణ (2/41), నితీశ్ కుమార్ రెడ్డి ఒక వికెట్ తీశాడు. ఇక భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య టెస్టు సిరీస్ జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. హెడింగ్లే వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.

**ఇంగ్లాండ్‌తో టెస్టుల కోసం భారత జట్టు:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుదంర్, శార్దుల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్

# టెన్షన్‌తో నిద్రమాత్రలు తీసుకోవాలనుకున్నా

## ఎయిడెన్ మార్‌క్రమ్



ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ 2025 ఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఓడించిన దక్షిణాఫ్రికా టెస్టు ఛాంపియన్‌గా అవతరించింది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ.. 27 ఏళ్ల తర్వాత ఐసీసీ టైటిల్ సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు ముందు ఆస్ట్రేలియా 282 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. ఈ సమయంలో ఆస్ట్రేలియాదే గెలుపు అని చాలా మంది అంచనా వేశారు. కానీ అద్భుతంగా రాణించిన దక్షిణాఫ్రికా బ్యాటర్లు.. విజయాన్ని అందుకున్నారు. ఇందులో ముఖ్యంగా ఆ జట్టు ఓపెనర్ ఎయిడెన్ మార్‌క్రమ్ సెంచరీతో జట్టును గెలిపించాడు.గతంలో చాలా సార్లు దక్షిణాఫ్రికా ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌లలో ఓడిపోయింది. కొన్ని సార్లు ఈజీగా గెలిచే స్థానం నుంచి అనూహ్యంగా తడబడి.. ఒత్తిడికి చిత్తయి పరాజయం పాలైంది. గతేడాది భారత్‌తో జరిగిన టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లోనూ ఇదే పునరావృతం చేసింది. కానీ ఈసారి మాత్రం ప్రొటీస్ టీమ్ పట్టువదల్లేదు. అందుకు ప్రధాన కారణం మార్‌క్రమ్. ఫైనల్ మ్యాచ్ తర్వాత మాట్లాడిన మార్‌క్రమ్.. టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో భారత్ చేతిలో ఓటమి తనను ఎంతో బాధించిందని చెప్పాడు. మళ్లీ అలాంటి పరిస్థితి రాకూడదనే లక్ష్యంగా ఆడినట్లు పేర్కొన్నాడు. ఆ ఆలోచనే తనలో స్ఫూర్తి నింపిందని వివరించాడు. "ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా.. గత టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో ఓటమి గురించి నేను చాలా ఆలోచించా. భారత్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో ఔట్ అయ్యాక నేను ఒంటరిగా కూర్చుని ఎంతో నిరాశకు గురయ్యాను. మరోసారి అలాంటి పరిస్థితి రాకూడదని అప్పుడే నిర్ణయించుకున్నాను. ఆ ఆలోచనే నాలో స్ఫూర్తినింపింది. అందుకే డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఎక్కువ సేపు క్రీజులో ఉ ఒడగలిగా" అని మార్‌క్రమ్ అన్నాడు. "ఫైనల్‌లో సెంచరీ కొట్టాక నేను చాలా భావేద్వేగానికి లోనయ్యా. జట్టు విజయం కోసం పోరాడుతున్నందుకు ఏడుపు కూడా వచ్చింది. ముఖ్యంగా మూడో రోజు ఆట ముగిశాక.. ఆ రోజు రాత్రి నాకు అస్సలు నిద్రపట్టలేదు. మా విజయానికి ఇంకా 69 పరుగులు అవసరమైన దశ అది. నిద్ర కోసం ఓ దశలో నిద్ర మాత్రలు తీసుకోవడానికి కూడా ప్రయత్నించా. నా మనసు నిండా ఏవేవో ఆలోచనలు తిరిగాయి. కానీ చివరి రోజు మేం అనుకున్న విజయం సాధించాం" అని చెబుతూ మార్‌క్రమ్ భావోద్వేగానికి గురయ్యాడు.

# భారత్ ఆశలకు ఐసీసీ బ్రేక్

**డబ్ల్యూటీసీ 2027 ఫైనల్ నిర్వహణకు భారత్ ఆసక్తి**

**వచ్చే మూడు ఫైనళ్లు ఇంగ్లండ్‌లోనే అని ఐసీసీ నిర్ణయం!**

ప్రస్తుతం ఇంగ్లండ్ వేదికగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ జరుగుతోంది. ఈసారి దక్షిణాఫ్రికా విజయం ఖాయంగా కనిపిస్తోంది. భారత్‌లో కూడా ఈ ఫార్మాట్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ఉన్న క్రేజే దానికి నిదర్శనం. ఈ నేపథ్యంలో డబ్ల్యూటీసీ 2027 ఫైనల్‌ను నిర్వహిండానికి భారత్ ఆసక్తి కనబరుస్తోంది. అయితే భారత్ ఆశలకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్– ఐసీసీ బ్రేక్ వేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు వార్తలు వెలువడుతున్నాయి. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఫుల్ క్రేజ్ ఉన్న ఈ ఫైనల్ పోరుకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి– (బీసీసీఐ) ఆసక్తి చూపినప్పటికీ.. వచ్చే మూడు సీజన్ల ఫైనల్స్‌ను కూడా ఇంగ్లాండ్‌లోనే నిర్వహించాలని ఐసీసీ (ఐసీసీ) నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై వచ్చే నెలలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2019లో మొదలైంది. రెండేళ్ల సైకిల్ తర్వాత డబ్ల్యూటీసీ ఫైనల్స్‌ను 2021 నుంచి నిర్వహిస్తున్నారు. 2021లో ఇంగ్లండ్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో భారత్ ఓటిమి పాలైంది. న్యూజిలాండ్ డబ్ల్యూటీసీ ఛాంపియన్‌గా నిలిచింది. ఆ తర్వాత 2023లో కూడా ఇంగ్లండ్‌లోనే జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరిన టీమ్‌ఇండియా.. ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. 2023–25 సైకిల్‌లో భాగంగా ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్‌కు లార్డ్స్ వేదికైంది. తాజా సీజన్‌తో కలిపి ఇప్పటివరకు మూడు ఎడిషన్ల ఫైనల్ మ్యాచ్‌లను (సౌతాంప్టన్, ఓవల్, లార్డ్స్) ఇంగ్లండ్‌లోనే నిర్వహించారు.

**ఐసీసీ అధికారిక ప్రకటన అప్పుడే**

అయితే భారత్ ఆసక్తి కనబర్చినప్పటికీ.. 2027, 2029, 2031లో జరిగే డబ్ల్యూటీసీ ఫైనల్స్ ఆతిథ్య హక్కులను ఇంగ్లండ్‌కే ఇవ్వాలని ఐసీసీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే దీనిపై ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు అధికారులకు సమాచారం ఇచ్చినట్లు క్రీడా వర్గాల సమాచారం. జులైలో సింగపూర్ వేదికగా జరిగే ఐసీసీ వార్షిక సదస్సులో ఈ నిర్ణయాన్ని అధికారికంగా ఆమోదించి ప్రకటన విడుదల చేయనున్నారని వార్తలు వస్తున్నాయి. ఇక వచ్చే డబ్ల్యూటీసీ మూడు ఫైనల్స్‌ను ఇంగ్లండ్‌లోనే నిర్వహించడం లాంఛనమేనని యూకేకు చెందిన ఓ వార్తా సంస్థ కథనం ప్రచురించింది. ఇక, 2025–27 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్ కూడా ఇంగ్లాండ్‌లోనే ప్రారంభం కానుంది. ఇటీవలే దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ విడుదల చేసింది. జూన్ 20 నుంచి భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం అవుతుంది.









## ఒంటిపై నూలుపోగు లేకుండా నగ్నంగా..

మలయాళ బ్యూటీ అమలా పాల్, తన సినిమాలతోనే కాకుండా వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తుంటారు. ముఖ్యంగా ఆమె నటించిన 'ఆడై' ( తెలుగులో 'ఆమె' ) చిత్రంలోని నగ్న సన్నివేశం గురించి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మరోసారి ప్రస్తావించారు. 15 మంది మగవారి సమక్షంలో దుస్తులు లేకుండా నటించడం తనకు సవాలుగా అనిపించిందని, ఆ సమయంలో వారిని తన భర్తలుగా భావించి నటించానని ఆమె వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మలయాళ బ్యూటీ అమలాపాల్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 2009లో మలయాళ చిత్రం 'నీలతామర'తో ఎంట్రీ ఇచ్చిన ఈ భామ .. తమిళంలో 'మైనా' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ చిత్రానికి గాను తమిళనాడు ప్రభుత్వం నుంచి ఉత్తమ నటి అవార్డు సైతం అందుకుంది. ఇక తెలుగులో నాగచైతన్య సరసన 'బెజవాడ' చిత్రంలో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత నాయక్, లవ్ ఫెయిల్యూర్, ఇద్దరమ్మాయిలతో వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకి బాగానే దగ్గరైంది.




# 'కన్నప్ప' ట్రైలర్ విడుదల



బహుభాషా నటుడు విష్ణు మంచు టైటిల్ రోల్‌లో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కన్నప్ప' అధికారిక తెలుగు ట్రైలర్ విడుదలైంది. ఈ సినిమాలో మోహన్ బాబు, ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్ వంటి దిగ్గజ నటులు నటిస్తుండటంతో సినిమాపై మొదటినుంచీ భారీ అంచనాలున్నాయి. తాజాగా విడుదలైన ట్రైలర్, ఆ అంచనాలను మరింత పెంచేలా ఉంది, ముఖ్యంగా తిన్నడి పాత్రధారి పలికే సంభాషణలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

ట్రైలర్ ప్రారంభంలోనే, "ఏ దేవుడు లేరు జీవులు లేరు... అది వట్టి రాయి" అంటూ తిన్నడి పాత్ర తనదైన శైలిలో భగవంతుని ఉనికిని ప్రశ్నించే సంభాషణలతో ఆకట్టుకుంటుంది. శివుడిని "రాయి" అని సంబోధించడంపై గూడెంలోని పెద్దల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. "శివుడిని రాయి అంటావా?", "రాయిని రాయనక ఏమంటారు?" వంటి సంభాషణలు కథలోని సంఘర్షణను స్పష్టం చేస్తున్నాయి.

ఆ తర్వాత కాలంలో... "ఈ వాయులింగ రహస్యం కాపాడటానికి నా ప్రాణాల సైతం అర్పిస్తాను. ఈ గూడెంలో ఏ బిడ్డకీ ఆపద రానివ్వను ఇది నా ఆన, తిన్నడి ఆన" వంటి డైలాగ్‌లు తిన్నడి పాత్రలోని ధీరత్వాన్ని, నిబద్ధతను తెలియజేస్తున్నాయి.

"ఆ పెద్దోళ్ళందరికంటే నేనే పెద్దోడిని, నన్ను మించిన శివభక్తుడు ఈ సృష్టిలో లేడు" అని తిన్నడు ధీమాగా చెప్పడం, "నువ్వ నీ దేవుడు తోడు దొంగలే" వంటి మాటలు అతని తిరుగుబాటు స్వభావాన్ని, అచంచల విశ్వాసాన్ని చాటుతున్నాయి. "శివయ్య అని మనసారా పిలువు" అన్న మాటలకు, "అది ఈ జన్మలో జరగదు" అని బదులివ్వడం తిన్నడి పాత్రలోని వైవిధ్యాన్ని సూచిస్తుంది. "తెలివిలో నీకన్నా గొప్పవాడు ఒకడు ఉన్నాడని తెలిసి అతని బొటనవేలు తెంపించింది నువ్వే కదా" అనే సంభాషణ ద్వారా పరోక్షంగా ఏకలవ్యుడి ప్రస్తావన కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తంమీద, ట్రైలర్ ద్వారా 'కన్నప్ప' చిత్రం ఒక గొప్ప శివభక్తుడి కథను భారీ హంగులతో, బలమైన భావోద్వేగాలతో తెరకెక్కిస్తున్నట్లు స్పష్టమవుతోంది. విజువల్స్, నేపథ్య సంగీతం, ముఖ్యంగా పవర్ ఫుల్ డైలాగ్స్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. విష్ణు మంచుతో పాటు మోహన్ బాబు, ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్ వంటి హేమాహేమీలు నటిస్తుండటంతో ఈ సినిమా భారతీయ సినీ చరిత్రలో ఒక ప్రత్యేక చిత్రంగా నిలిచిపోతుందని అభిమానులు ఆశిస్తున్నారు. 'మహాభారతం' వంటి విజయవంతమైన సీరియల్‌ను అందించిన ముకేశ్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన దర్శకత్వ ప్రతిభ, విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కావడంతో సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఎంతో కాలంగా ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు ట్రైలర్ మంచి అనుభూతిని పంచిందని చిత్ర వర్గాలు తెలిపాయి.

అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని, 'కన్నప్ప' చిత్రాన్ని ఈ నెల 27వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ట్రైలర్ విడుదల సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. ఈ సినిమా తెలుగు ప్రేక్షకులతో పాటు ఇతర భాషల వారిని కూడా ఆకట్టుకుంటుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.




## ప్రేమ పై సమంత క్లారిటీ

**ఒకేసారి రాజ్ నిడిమోరు భార్యకు, శోభితకు కౌంటర్**

సమంత, రాజ్ నిడిమోరు మధ్య సంబంధం గురించి కొద్దికాలంగా వదంతులు వస్తున్నాయి. సమంత నటించిన 'ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్‌కు రాజ్ నిడిమోరు దర్శకత్వం వహించిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే ఇద్దరి మధ్య పరిచయం పెరిగిందనీ, అది ప్రేమగా మారిందనీ కొందరు చెబుతున్నారు. ప్రత్యేకంగా సమంత ఇటీవల పోస్ట్ చేసిన ఫొటోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఆ ఫొటోలో రాజ్ నిడిమోరు భుజంపై సమంత.. వాలి ఉండటం అభిమానులకు ఆసక్తికరంగా మారింది. ఇది కొందరిలో అనుమానాలను కలిగించినా.. మరికొందరు వీళ్లు పెళ్లి చేసుకోవడం కాయం అంటూ.. ఫిక్స్ అయిపోయారు.. అయితే రాజ్ నిడిమోరు ఇప్పటికే వివాహితుడు. తాను.. తన భార్యకు విడాకులు ఇచ్చి సమంతను పెళ్ళి చేసుకోనున్నాడనె ప్రచారం జరుగుతోంది. రాజ్ నిడిమోరు భార్య మాత్రం ఇది వరకు ఎటువంటి అధికారిక ప్రకటన ఇవ్వలేదు. కానీ కొన్నిసార్లు సోషల్ మీడియాలో ఇన్ డైరెక్ట్ గా కామెంట్లు పెడుతూ వస్తోంది. ఈ క్రమంగా..సమంత తాజాగా తన సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. "ఎప్పుడూ నిశ్శబ్దంగా ఉండకండి. మీరు ఎవరినైనా ఆరాధించినప్పుడు అది వాళ్లకు చెప్పెయ్యండి. మనం మనుషులం, చాలా పెళుసు, తాత్కాలికం. మనుషులు మన ముందున ఉండగా మన మనోభావాలను వ్యక్తపరచుకోవాలి" అన్నది ఆమె పోస్ట్‌లో ఉండటం చర్చనీయాంశంగా మారింది.

## గ్లామర్ డోర్‌లు ఎత్తేసిన సావిత్రక్క..

తీన్మార్ సావిత్రక్కగా ఫేమస్ అయిన బిగ్ బాస్ 3 కంటెస్టెంట్ శివజ్యోతి ఏకంగా తన బాత్రూమ్ వీడియోను రిలీజ్ చేసి అందర్ని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్‌గా మారింది. యాంకర్ శివజ్యోతి ఇటీవల ఎక్కువగా కాంట్రవర్సీ అంశాలతో వార్తలలో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఆమె ఆత్మహత్య యత్నం చేసుకున్నట్లు పలు మీడియాల్లో కథనాలు వచ్చాయి. దీంతో ఆమె రంగంలోకి దిగి మరీ దీనిపై క్లారిటీ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో మరల సావిత్రక్క ఏకంగా తాను స్నానం చేస్తున్న బాత్రూమ్ వీడియో ఒకటి రీల్ చేసింది. తీన్మార్ వార్తలలో శివజ్యోతి తెలంగాణ యాసలో ఎంత ఫేమస్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. ముఖ్యంగా బిగ్ బాస్ 3 హౌస్ లోకి వెళ్లి అక్కడ కొన్ని వారాలపాటు గట్టిగా పోటీనిచ్చింది. ఆ తర్వాత పలు షోస్ లలో కూడా చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా.. శివజ్యోతి ఏకంగా తన భర్త కోసం అంటూ బాత్రూమ్ లో ఆమె స్నానం చేస్తున్న వీడియోను రికార్డు చేసుకుని మరీ రిలీజ్ చేసింది.



Printed, Published and Owned by **MOHAMMAD ABDUL RAHEMAN,** and Printed at MM Printers, 1-227-3, MM Printers, REBBANA, KUMURAM BHEEM ASIFABAD- 504292, and Published from H.NO. 3-622, BAZARWADI, ASIFABAD, KUMRAMBHEEM ASIFABAD, MANCHERIAL, TELANGANA - 504293. **Editor: MOHAMMAD ABDUL RAHEMAN. RNI NO : TGTEL/25/A0273** Email: udyamakeratam@gmail.com. Phone No: **9030717172**